ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 16 జులై, 2025 | పేజీలు :08

## బధిర విద్యార్థులకు అన్ని విధాలా ప్రోత్సాహం



వివరాలు మెయిన్‌లో...



## పచ్చదనం..ఆరోగ్యబరితం

**ప్రజాపక్షం/గోదావరిఖని :** వన మహోత్సవంలో భాగంగా రామగుండం నగరపాలక కార్యాలయం ఎదుట ప్రధాన రహదారి డివైడర్ మధ్యన రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ మంగళవారం మొక్కలు నాటారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, నగరపాలక ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ, సింగరేణి ఆర్జీ1 జీఎం డి.లలిత్‌కుమార్ మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఆర్జీ1 ఏరియా ఆధ్వర్యంలో 8.5 కిలోమీటర్ల పరిధిలో నగర సుందరీకరణలో భాగంగా ప్రధాన రహదారి డివైడర్ మధ్య 19 వేల మొక్కలను నాటుతున్నట్లు తెలిపారు. రూ.79 లక్షలతో కొనుగోలు చేసిన ఈ మొక్కలను ప్రత్యేకంగా పూణే నుంచి తెప్పించి నాటుతున్నట్లు తెలిపారు. ఈ మొక్కలను భారీ క్రేన్ సాయంతో నాటారు. వీటి సంరక్షణను ప్రత్యేకంగా చేపట్టనున్నట్లు తెలిపారు. నగరపాలక కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు.

## ఇందిరమ్మ ఇళ్లు వేగవంతం

### జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు .మంగళవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని గుంజపడుగు ,పెగడపల్లి మండలంలోని నంచర్ల గ్రామాలలో ఇందిరమ్మ పథకం కింద లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ళ నిర్మాణాలను కలెక్టర్ సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరత గతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని,ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్మాణాలు చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు.గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని తెలుసుకొని లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.వివిధ కారణాలవల్ల ఇల్ల మాణాలు ప్రారంభించ లేకపోయినా లబ్ధిదారులను కలిసి వారికి ఇల్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు.పురోగతిలో ఉన్న ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని లబ్దిదారులతో మాట్లాడారు.ప్రభుత్వం ఇచ్చిన నిర్ణీత సమయంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవాలి అన్నారు .ఇంటి నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.నిర్మాణాలపనులను వేగంగా పూర్తి చేసుకోవాలని వివిధ దశలను అనుసరిస్తూ వెంట వెంటనే మీ ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు .ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్ ,హౌసింగ్ డి ఈ భాస్కర్ , ఎంపీడీవో రామ్ రెడ్డి ,ఎంపీ ఓ సురేష్ రెడ్డి,తహసిల్దార్ వరందన్ ,ఆర్ ఐ జీవన్ ,ఏపీఓ వేణు ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డివన్ పట్టాలపై సర్వే



నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.జిల్లాలోని డివన్(డి1) పట్టాల జారీపై మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రెవెన్యూ,సర్వే శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,డి వన్ పట్టాలపై క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టే అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పారదర్శకంగా,నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు.భూ హక్కులపై స్పష్టత కలిగేలా దరఖాస్తుల పరిశీలనలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రెవెన్యూ సదస్సుల్లో మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులను భూభారతి పోర్టల్ లో వెంటనే అప్డేట్ చేయాలని,వీలైనంత ఎక్కువ అప్లికేషన్లను త్వరితగతిన డిస్పోజ్ చేయాలని తహసీల్దార్లకు సూచించారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,తహసీల్దారు,సర్వే శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డినెన్స్‌తో బిసిలకు అన్యాయం చేసే కుట్ర

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఆర్డినెన్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టి ఆర్డినెన్స్ తీసుకొచ్చి ప్రయత్నం చేస్తుందని దీని వెనకాల బీసీలకు అన్యాయం చేసే భారీ కుట్ర దాగి ఉందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. మంగళవారం సిరిసిల్లలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. వాస్తవాలను కప్పిపుచ్చి అవాస్తవాలను మీడియా ద్వారా ప్రజలకు చేరవేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలకు కొన్ని బిసి సంఘాలు వత్తాసు పలుకుతున్నాయని అన్నారు. రాజశేఖర్ రెడ్డి 4 శాతం రిజర్వేషన్ ఇస్తే గత జిహెచ్ఎంసి ఎన్నికలలో బీసీలకు ఎలాంటి అన్యాయం జరిగిందో బీసీలు గుర్తించాలన్నారు. కెసిఆర్ సమగ్ర సర్వే చేపట్టినప్పుడు బీసీ జనాభా 51 శాతం వస్తే, కాంగ్రెస్ పార్టీ కులగనన్న చేస్తే 42 శాతం వచ్చిందని అంటే ఐదు శాతం తగ్గిస్తే 18 లక్షల మంది బీసీలను పరిగణలోకి తీసుకోలేదన్నారు. ఇక్కడనే అన్యాయం జరుగుతున్నట్టు కనబడుతుందన్నారు. 42 శాతం ఆర్డినెన్స్ తీసుకొస్తున్నాం అన్న కాంగ్రెస్ అందులో 10 శాతం ముస్లిం జనాభాను తీసివేస్తే ఇచ్చేది 32 శాతమే అని బీసీలు గమనించాలని, నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇంతకుముందే 27 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించిందని, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు శాతం మాత్రమే జోడించిందన్నారు. జనాభాలో ముస్లింలు 12 శాతం అయితే ఈ రిజర్వేషన్ ద్వారా 82 శాతం ముస్లింలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఈ పద్ధతి మంచిది కాదని కాంగ్రెస్ పార్టీ ఆర్డినెన్స్ తీసుకురావడాన్నీ బిజెపి పార్టీ వ్యతిరేకించదని, రిజర్వేషన్ ఆర్డినెన్స్ తీసుకొస్తే వ్యతిరేకిస్తుందని ఇది రాజ్యాంగ విరుద్ధం అన్నారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్ ను సుప్రీంకోర్టు కొట్టి వేసిందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయం దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. 42 శాతం లో 10 శాతం ముస్లింల జనాభా తీసివేసి ఇస్తే నరేంద్ర మోడీ తో మాట్లాడి ఒప్పించే బాధ్యత మాది అన్నారు. బీసీలకు అన్యాయం జరిగితే వ్యతిరేకిస్తామన్నారు. బీసీల కోసం ఆలోచించే పార్టీ భారతీయ జనతా పార్టీ అని బీసీలకు జరిగే అన్యాయాన్ని వ్యతిరేకించే పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, పట్టణ అధ్యక్షులు దోమల శ్రీకాంత్, నాయకులు వేణు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి



**ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి :** ప్రతి ఆషాడమాసంలో జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్‌లోని పాత కలెక్టరేట్‌లో వెలసిన శ్రీనవదుర్గ ఆలయంలో టీఎన్‌జీఓస్ అధ్యక్షులు సుమన్ ఇతర కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముఖ్యఅతిథులుగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, సీపీ సాయిచైతన్యలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిథులు బోనమెత్తిఅమ్మవారికి సమర్పించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ జిల్లా ప్రజలు సుభిక్షంగా ఆనందోత్సవాల మధ్య ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా పాడిపంటలతో సుభిక్షంగాఉండేలా చల్లంగా చూడాలని అమ్మవారిని కోరుకున్నారు. పెద్ద ఎత్తున టీఎన్‌జీఓ అధ్యక్షులుసుమన్ కుల మతాలకు తేడా లేకుండా అమ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు చేయడంతో పాటు మహా అన్నదాన కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## వడ్డీ మాఫీ నిధులు విడుదల

ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధిఃజగిత్యాల జిల్లాలో మహిళా సంఘాలకు సంబంధించి ప్రభుత్వం రూ.15.30 కోట్ల వడ్డీ మాఫీ నిధులు విడుదల చేసిందనిజిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ తెలిపారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని 11,808 మహిళా సంఘాలు తీసుకున్న బ్యాంక్ లింకేజీ రుణాలకు సంబంధించి ఈ వడ్డీ నిధులను ప్రభుత్వం మంజూర్ చేసిందని పేర్కొన్నారు. ఈ వడ్డీ మాఫీ నిధులను సంఘాల వారిగా వారి ఖాతాల్లో జమ చేయనున్నట్లు డీఆర్డీవో తెలిపారు

## డీజిల్ ఆదా చేసిన ఆర్టీసి డ్రైవర్లు

ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ః జగిత్యాల ఆర్టీసీ డిపోలో అత్యుత్తమ డ్రైవింగ్ నైపుణ్యంతో ఎక్కువగా ఆయిల్ సేవ్ చేసిన ఇద్దరు డ్రైవర్లను డిపో మేనేజర్ కల్పన సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. డ్రైవర్ బంగారయ్య 68 లీటర్ల డీజిల్ ఆదా చేయగా, శ్రీనివాస్ 63 లీటర్ల ఆయిల్ ఆదా చేశారన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మిగతా డ్రైవర్లు మంచి కెఎంపిఎల్ సాధించి, ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణ అనుభూతిని కల్పించేందుకు కృషి చేయాలని కోరారు.

## బస్తీ దవాఖాన కోసం భవన పరిశీలన

ప్రజాపక్షం/బోధన్ఃబోధన్ పట్టణంలోని 29వ వార్డులో ఏర్పాటు చేయబోయే బస్తీ దవాఖాన కోసం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ గుడి దగ్గరలో గల చావడిని పరిశీలించి బస్తీ దవాఖాన ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారిని డాక్టర్ సమత, మున్సిపల్ కమీషనర్, జాదవ్ కృష్ణ తదితరులు ఉన్నారు.

# చందునాయక్ కేసులోని నిందితులను శిక్షించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చందు నాయక్‌పై మంగళవారం ఉదయం మలక్‌పేటలోని శాలివాహన పార్కులో కళ్లల్లో కారంపొడి చల్లి కాల్పులు జరిపి హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ కోరారు. పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవాలని సంకల్పంతో చందు నాయక్ విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీలో చేరారని, హైదరాబాద్ నగరంలోని దిల్‌సుఖ్‌నగర్, చైతన్యపురి ప్రాంతంలో నివాసముంటూ పేదల కోసం గూడు లేని వారికోసం గుడిసెలు వేయించి భూ పోరాటాలు నిర్వహించిన నాయకుడని కొనియాడారు. సిపిఐలో క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయికి నాయకునికిగా అంచెలంచెలుగా చందునాయక్ ఎదిగారని పేర్కొన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీ నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారని తెలిపారు. అలాంటి నాయకుడిని దుర్మార్గులు కాల్పులు జరపడంతో అక్కడికక్కడే మరణించడం దారుణమని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి దుండగులను వెతికి పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరారు. చందునాయక్ మరణం పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు. వారి మృతి పట్ల సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి పక్షాన తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు పంజాల శ్రీనివాస్ తెలిపారు.

## చెరుకు రైతుల పక్షాన నిలబడి కొట్లాడుతాం

ప్రజాపక్షం / మల్లాపూర్ః పసుపు రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎంపి ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో జాతీయ పసుపు బోర్డును, పరిపాలన సౌలభ్యం కోసం కార్యాలయం ఏర్పాటు చేసి పసుపు రైతుల ఆకాంక్షను బిజెపి ప్రభుత్వం నెరవేర్చిందని, కానీ ఈ ప్రాంత చెరుకు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ హామీ ఏమైందని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత హడావిడిగా సబ్ కమిటీలు ఏర్పాటు చేసి 2025 డిసెంబర్ లోగా పూర్తి చేస్తామని రైతులకు అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చిందని, కానీ నేటి వరకు శిధిలావస్థలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీలోని ఇటుకను సైతం కదల్చకుండా కనీసం దాని ఊసే లేకుండా కాలయాపన చేస్తుందన్నారు. చెరుకు రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో ఈ నెల 20వ తేదీ ఆదివారం



ఉదయం 8గంటలకు మండల కేంద్రంలోని కనక సోమేశ్వర ఆలయం నుండి షుగర్ ఫ్యాక్టరీ వరకు మండల బిజెపి ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. రైతుల ఆకాంక్షలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతుల పట్ల కపట ప్రేమ చూపిస్తూ ఓట్లు దండుకోవడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. మహా పాదయాత్రలో బిజెపి నాయకులు,కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల ఉపాధ్యాక్షులువంగరిశివ, బిజెవైఎం మండల అధ్యక్షుడు పందిరి నాగరాజు, ఓబిసి మోర్చా అధ్యక్షుడు గజ్జి శ్రీను, ప్రధాన కార్యదర్శులు గద్దం నర్సారెడ్డి, ఆకుల సతీష్, నాయకులుఇల్లెందుల కృష్ణమాచారి, మొరపు జలపతి, రాజేందర్ ఉన్నారు.

## క్షయ అనుమానిత లక్షణాలున్న వారికి వైద్య పరీక్షలు

ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం ః జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సమగ్ర క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరంలో క్షయ అనుమానిత లక్షణాలు గల వారికి తెమడ పరీక్షలు, షుగర్ వ్యాధి,హెచ్ఐవి తదితర పరీక్షలు నిర్వహించారు. అనంతరం జిల్లా క్షయ వ్యాధి వైద్యులు ఉప వైద్యాధికారి డా. ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాల పై బడి దగ్గు, సాయంత్రం పూట జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం తదితర లక్షణాలు ఉన్న వారిని ప్రభుత్వ ఆసుపత్రికి పంపినట్లయితే తెమడ పరీక్షలో క్షయ నిర్ధారణ అయినట్లయితే వారికి ప్రభుత్వ ఆసుపత్రి నుండి డాట్స్ ద్వారా ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందనిఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వోలు విజయ భాస్కర్, శైజాద్ సుల్తానా, నర్సింగ్ ఆఫీసర్స్ రాజేందర్, హెచ్ఈవో కృపాకర్, పిహెచ్‌యన్ హేమలత, సూపర్‌వైజర్‌లు ల్యాబ్ టెక్నిషియన్ రెహమతుల్లా, ఏఎన్ఎంలు, ఆశాలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మానవ సేవే మాధవ సేవ



ప్రజాపక్షం /ధర్మపురి ః చిన్న పిల్లలు దైవ సమానులని వారికి సేవ చేస్తే దైవానికి చేస్తున్నట్లేనని జగిత్యాల జిల్లా ధర్మపురి మండల విద్యాధికారి ఎస్. సీతాలక్ష్మి అన్నారు. ధర్మపురి పట్టణంలోని న్యూ హరిజన వాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళశారం విశ్రాంత విద్యాధికారి మ్యాన రాజయ్య, రూ.లు 10వేల విలువ గల ఐడి కార్డ్స్, టై, బెల్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈవో సీతాలక్ష్మి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సామాగ్రి అందించిన రిటైర్ట్ ఎంఈవో మ్యాన రాజయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యాక్షులు వేముల రాజేష్, హెచ్ఎంలు కొలిచాల శ్రీనివాస్, కనకతార, అంగన్వాడీ టీచర్, జె. మాధవి లత, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మామిడాల రవీందర్, ఉపాధ్యాయులు బుగ్గారపు హరీష్, రొట్టె సరిత, మ్యాన సునిత, రావులపెల్లి శ్రీనివాస్, భోగ శివప్రసాద్, మ్యాన పవన్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జైన పిఏసిఎస్ ఎఫ్‌పివోకు ఎంపిక

ప్రజాపక్షం / ధర్మపురి ః జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం జైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎఫ్‌పివోకి ఎంపిక కాగా మంగళవారం రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతుల మీదుగా ఎఫ్‌పివో నజరానాగా రూ.లు 3లక్షల 16వేల విలువ గల చెక్కును సంఘం అధ్యక్షులు సొల్ల నరేష్ అందుకున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గ్రామీణ స్థాయిలో వ్యవసాయానికి ఆర్థిక మద్దతు ఇచ్చే సంస్థలుగా తెల్సిందే కాగా తెలంగాణ ప్రభుత్వం నాబార్డు సంస్థల పిఏసిఎస్‌ను ఎఫ్‌పివోగా మార్పు చేస్తూ రైతులకు అధిక లాభాలతో పాటు అనేక ప్రయోజనాలు కల్పిస్తూ ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయి. జైన పిఏసిఎస్ చైర్మన్ నరేష్ మాట్లాడుతూ జైన సహకార సంఘాన్ని ఎఫ్‌పివోకి ఎంపిక చేసిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా సహకార అధికారి సిహెచ్. మనోజ్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్మూర్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పి. ప్రమీద

ప్రజాపక్షం /ఆర్మూర్ ః మునిసిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఇటీవలే నూతన సూపరింటెండెంట్‌గా (అనస్తియా) డాక్టర్ పి. ప్రమీద పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా ఉన్న డాక్టర్ రవికుమార్ ఇదే ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తు



న్నారు.వైద్యులు, కార్యాలయ సిబ్బంది డాక్టర్ ప్రమీదకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి బాటలో నడుపుతానని, రోగులకు అందరికి అందుబాటులోఉంటానని, ఆరోగ్యమేమహాభాగ్యం అన్న స్ఫూర్తిని ప్రజలందరికి తెలిసేటట్టు చేస్తానని ఆమె అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బంది సహాయ సహకారాలతో ఆసుపత్రికి ఒక మంచి గుర్తింపు తెచ్చేలా తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

# సుల్తానాబాద్‌లో మాఫియాను తలపించేలా జోరుగా మర్డర్లు

### భార్యాభర్తల పంచాయతీలో పరస్పర దాడులు
### కత్తులు, రాడ్లు, కర్రలు, హ్యాండ్ పంచులతో ఒకరిపై ఒకరు దాడులు
### ఇద్దరు మృతి.. మరోఇద్దరికీ తీవ్ర గాయాలు
### సుగ్లాంపల్లి వద్ద జరిగిన సంఘటన



ప్రజాపక్షం/సుల్తానాబాద్ ః కత్తిపోట్లతో సుల్తానాబాద్ పట్టణం ఒక్కసారిగా కలవరపడింది. మానవ సంబంధాలకు విలువ లేకుండా మనుషులమనే కనీస ఆలోచన లేకుండా జాతరలో బలిచ్చే మేకలు కోళ్ల వలె విచక్షణ రహితంగా ఒకరినొకరు పొడిచి చంపుకున్నారు.అన్యోన్యంగా జీవిస్తూ తమ పచ్చని సంసారానికి ప్రతిరూపంగా ఇద్దరు కూతుళ్లు సైతం జన్మించడంతో కాపురంలో కలతలు చెలరేగడంతో భార్యభర్తలను పెద్దలు పంచాయతీ ఏర్పాటు చేసి కలపాల్సింది పోయి పంచాయతీలో దాడులను ప్రోత్సహించిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పంచాయతీలో ఇరువర్గాల మధ్య వివాదం పెరిగి ఒకరి నొకరు పరస్పరం కత్తులు , రాడ్లు, కర్రలు, హ్యాండ్ పంచ్లతో ఒకరిపై మరొకరు విచక్షణారహితంగా దాడులు జరుపుకోవడంతో ఇద్దరూ మృతి చెందిన సంఘటన సుల్తానాబాద్ పట్టణం సుగ్లంపల్లి శివారులో చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం ప్రకారం పెద్దపల్లి కి చెందిన మోటం లక్ష్మి(20) సంవత్సరాల క్రితం ఓదెల మండల కేంద్రానికి చెందిన మోటం మారయ్యను వివాహం చేసుకుంది. లక్ష్మి కిఇద్దరు కుమార్తెలు రమ్య, మోటం అపర్ణ ఉన్నారు. వీరిద్దరి భార్యాభర్తల పంచాయతీ గత 5 నెల నెలల నుండి పెండింగ్ లో ఉండడంతో, మారయ్య భార్య లక్ష్మి కాపురానికి రాకపోవడంతో, మారయ్య పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఇరువర్గాల పెద్దమనుషులు సమక్షంలో తీర్మానం చేసుకుంటామని చెప్పి, మంగళవారం ఇరువర్గాలు సుల్తానాబాద్ మండలం సుగ్లాం పల్లి శివారు హర్యాలీ కిసాన్ బజార్ కు ఎదురుగా ఉన్న ప్లాట్‌లలో పెద్దమనుషులు పంచాయతీ నిర్వహించారు. ఇరు వర్గాల మధ్య వివాదం చెలరేగడంతో, పెద్ద పెల్లి శాంతినగర్ కు చెందిన పస్తం జంపయ్య వర్గీయులు, పస్తం అమ్ము తమ్ము, పస్తం లక్ష్మణ్, పాచర్ల పొడి నాగరాజు, పాచర్ల పొడి స్వరూప, కత్తులు రాడ్లు పంచులతో మారయ్య వర్గంపై దాడి చేశారు. మోటం మల్లేష్,(27), తండ్రి మోటం సారయ్య,(55) తో పాటు ఐదుగురు కొడుకులపై దాడి జరిగింది. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ (27)ను సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయుచుండగా ఆసుపత్రిలో మృతి చెందాడు. తీవ్ర గాయాలపాలైన మోటం మధునయ్యను ఛాతిలో పంచ్ చాకుతో పొడవగా, మోటం సారయ్య తలకు బలమైన గాయాలు కావడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు.. ఇరువర్గాలు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సుబ్బారెడ్డి తెలిపారు. కాగా మాఫియాను తలపించే విధంగా దాడులు జరగడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఆస్పత్రి వద్ద బంధువుల రోదనలతో మిన్నంటాయి. సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో ఉన్న మోటం మల్లేష్ మృతదేహాన్ని డిసిపి కరుణాకర్ ఏసిపి గజ్జి కృష్ణ పరిశీలించారు. సీఐ సుబ్బారెడ్డి, సర్కిల్ పరిధిలోని ఎస్సైలు శ్రావణ్ కుమార్, సిహెచ్ సనత్ రెడ్డి, వెంకటేష్, లక్ష్మీ నారాయణ రమేష్ తదితరులు ఉన్నారు.

# నేటి నుండి మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ముత్తారం :** శ్రీ ఆది మల్లికార్జున స్వామి, పట్నాలు, కళ్యాణ మహోత్సవాల కార్యక్రమాలు బుధవారం నుండి అంగరంగ వైభవంగా ప్రారంభం కాబోతున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్,ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి మల్లన్నగుట్టవెలిసిన శ్రీ ఆది మల్లికార్జున స్వామి పెద్దపట్నం, కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు నేటి నుండి 20 తేదీ వరకు వైభవంగా శ్రీ ఆది మల్లికార్జున స్వామి పెద్దపట్నం, కళ్యాణ మహోత్సవ వేడుకల కార్యక్రమాలను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి మల్లన్న గుట్ట వద్ద వెలసిన శ్రీ ఆది మల్లికార్జున



స్వామి దేవస్థానంలో ఉత్సాహభరితంగా, భక్తిశ్రద్ధలతో వార్షిక కళ్యాణ మహోత్సవాలు పాల్గొని అందరూ స్వామివారి అనుగ్రహం పొందాలన్నారు.పూజా కార్యక్రమాలు బుధవారంఉదయం 7గంటలకు పాలు, నెయ్యి, పంచామృతాలతో మహాభిషేకం అమ్మవారు పోచమ్మ, గ్రామదేవత, అంజన్న స్వామి, బీరప్ప స్వామి,ఆది మల్లన్న స్వామివారికి ప్రత్యేక పూజలు భక్తులు బిందెలతో పాలు, మంగళహారతులతో పాల్గొనున్నారు. అలాగే గురువారం,శుక్రవారం జోగు కార్యక్రమాలు శనివారంసాయంత్రం 4 గంటల 30 నిమిషలకు గంటలకుసుంకు బియ్యంపట్టుడు (తలంబ్రాలు కార్యక్రమం) ఉంటాయన్నారు.



## ఇల్లందకుంటలో ఉచిత వైద్య పరీక్షలు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్‌సెంటర్‌లో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపెయిన్‌లో ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అందులో భాగంగా బిపి, షుగర్, టిబి, హెచ్ఐవి, హెపటైటిస్ బి వంటి పరీక్షలు చేశా రు. ఈ సంధర్బంగా వైద్యులు మాట్లాడుతూ ఐసిటిఎస్ విభాగం పాల్గొని పరీక్షలు, కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. 30 సంవత్సరాలు పైబడ్డ వారికి బిపి, షుగర్ టెస్టులు చేసి మందు అందించామని తెలిపారు. మెడికల్ ఆఫీసుర్ డాక్టర్ తులసీ దాస్, లెప్రసీ ఆఫీసర్ డాక్టర్ నిక్కత్ ఫిర్దోస్, డాక్టర్ కళ్యాన్, డాక్టర్ హిమజ, ఎంఎల్‌హెచ్‌పి రోజా, సిహెచ్ఓ శ్యామల, విజయశ్రీ, బాలశౌరి, శ్రీనివాస్, రోజారాణి, సునీత,అజీజ్, ఏఎన్ఎంలు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహాధర్నాకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు




**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** బీసీలకు చట్టబద్దత 42 శాతం కల్పించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని దర్నా చౌక్‌కు ఎల్లారెడ్డిపేట మండలం నుండి తరలివెళ్ళారు.మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు బీసీల మహదర్నా నిర్వహించగా మండల బీఆర్ఎస్ అద్యక్షులు వర్స కృష్ణహరి, మాజీ ఏఎంసీ కొండరమేష్‌గౌడ్, మాజీ కో అప్షన్ జబ్బార్, రామబీమేశ్వర్, దేవరాజు, స్వామి, సురెందర్, సురేష్, శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, నర్సాగౌడ్, రాము తరలి వెళ్ళిన వారిలో ఉన్నారు.

## పేదప్రజలకు అండగా సిఎంఆర్ఎఫ్ చెక్కులు

**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన ఇనుముల లక్ష్మి కి రూ 3,50,000 వేల రూపాయల ఎల్ఓసి చెక్కును మంజూరు చేసి ఇప్పించారు.మంగళవారం మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన ఇనుముల లక్ష్మి కి అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన ( 3,50,000 ఎల్ఓసి) నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 3లక్షల50 వేల ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.3 లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని మండల పరిధిలో సోమవారం ఉదయం11 గంటల 30 నిమిషాల ప్రాంతంలో మల్లెపల్లి గ్రామానికి చెందిన విజ్జగిరి బానయ్య కేడీసీస్ బ్యాంకులో 50వేల రూపాయలను తీసుకొని కరీంనగర్ కు వెళ్లడానికి మంథని బస్టాండ్ లో బస్సు ఎక్కి కూర్చున్నాడు.ఆ తర్వాత కండక్టర్ టికెట్ డబ్బులు అడగగానే తన ప్యాంటు జేబులో ఉన్న డబ్బులు తీసి ఇద్దామని చూసేసరికి తన జేబులో ఉన్న డబ్బులు 50 వేల రూపాయలు కనిపించలేదు. తను బస్సు ఎక్కే సమయంలో చాలా మంది గుంపులుగా ఉన్నారని,అ సమయంలో ఎవరో తన డబ్బులను దొంగిలించినారని ఫిర్యాదు చేయగా దానిపై విచారణ చేసిన మంథని పోలీసు సిబ్బంది దొంగతనానికి పాల్పడిన వ్యక్తి కోట రాజయ్య గ్రామం పెద్దంపేట రామగుండం మండలం ప్రస్తుతం శ్రీపాద కాలనీ మంథని లో నివాసం ఉంటున్నాడని తెలిపారు. అతన్ని పట్టుకొని అతని వద్ద నుండి రూపాయలు 29,500 రూపాయలను స్వాధీనం చేసుకొని తదుపరి చర్య



నిమిత్తం అరెస్టు చేయడం జరిగిందన్నారు.ఎవరైనా ఇలాంటి నేరాలకు పాల్పడినట్లయితే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయని పోలీస్ సిబ్బంది హెచ్చరించారు.ఈ దొంగతనాన్ని అతి తొందరగా చేదించిన హెడ్ కానిస్టేబుల్ రమేష్,కానిస్టేబుళ్లు శివకుమార్,ఆదేశ్‌లను మంథని ఎస్ఐ రమేష్ ,సిఐ రాజు సిబ్బందిని అభినందించారు.

## ఘనంగా ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని దర్యాపూర్ మోడల్ పాఠశాల,జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ సంతోష్ కేసరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మోడల్ పాఠశాల,జూనియర్ కళాశాలలో నైపుణ్యాధారిత విద్య ప్రాముఖ్యతను వివరించడమే కాకుండా, యువత భవిష్యత్తులో ఉత్తమ ఉద్యోగావకాశాలను పొందే విధంగా నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరాన్ని విద్యార్థులకు తెలియజశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈ విద్యాసంస్థలో 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు అందుబాటులో ఉన్న వొకేషనల్ కోర్సులైన రిటైల్ మార్కెటింగ్, బ్యూటీ,వెల్నెస్ అంశాలపై విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ప్రదర్శనల ద్వారా విద్యార్థులు తమకు నేర్పిన నైపుణ్యాలను చక్కగా ఆవిష్కరించి, ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కేసరి మాట్లాడుతూ నేటి ప్రపంచంలో నైపుణ్య విద్యకు పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న వృత్తిపరమైన శిక్షణలను పూర్తిగా ఉపయోగించుకొని తమ భవిష్యత్తు పరిపక్వతకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఇం దులో అధ్యాపక బృందం అందరూ పాల్గొన్నారు.కార్యక్రమం స్కూల్ వొకేషనల్ ట్రైనర్లు వెంకటరాజం,అధ్యాపకులు పాల్గొన్నారు.

## భూకబ్జాలకు పాల్పడిన వారే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు



**ప్రజాపక్షం/జమ్మికుంట:** భూ కబ్జాలకు పాల్పడిన వారే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జమ్మికుంట మండలం కోరపల్లి మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా గ్రామంలో రాజకీయంగా తానంటే గిట్టని కొంతమంది కలిసి భూమి కబ్జా చేశానని తప్పుడు ఆరోపణలు చేశారని వాపోయారు. భూభారతి కార్యక్రమంలోనూ తనపై బ్యానర్ పట్టుకుని అసత్యపు ప్రచారం చేశారని తెలిపారు. దొంగే దొంగ అన్నట్లుగా పూర్తి ఆధారాలతో ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానని తెలిపారు. పోలీసులకు తప్పుడు సమాచారం ఇచ్చి అల్లర్లు సృష్టిస్తూ కందికట్ల మధుసూధన్, గిరవేన శ్రీనివాస్, ఫాస్టర్ అనిల్‌లు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. బహిరంగ చర్చకు సిద్దంగా ఉన్నానని తెలిపారు. పరువు నష్ట దవా వేసి నోటీసులు అందించానని, కోర్టుకు లాగుతానంటూ పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు అరెస్ట్

**ప్రజాపక్షం/ముత్తారం :** హైదరాబాదులో ఇంద్ర పార్క్ దగ్గర మంగళవారం ఉదయం 10 గంటలకు మహాధర్నా బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను బిసి లు అన్ని రాజకీయ పార్టీ నాయకులు కుల సంఘాల నాయకులు తాజా మాజీ బీసీ ప్రజాప్రతినిధులు వార్డు సభ్యులు,సర్పంచులు ఎంపీటీసీలు,జడ్పిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు,జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని కేషనపల్లి మాజీ సర్పంచ్ నూనె కుమార్, పోతారం మాజీ సర్పంచ్ మహేందర్ యాదవ్ తో పాటు పలువురిని ముత్తారం పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించి సాయంత్రం వదిలేశారు.

## నూతన సభ్యత్వాలు ఆమోదించాలి

**- మత్స్యశాఖ కమిషనర్ ను కలిసిన పెద్దపల్లి జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి**



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** హైదరాబాద్ లోని ఫిషరీస్ కార్యాలయంలోతెలంగాణ మత్స్యశాఖ కమిషనర్ నిఖిల ను మంగళవారం మత్స్యశాఖ పెద్దపల్లి జిల్లా డైరెక్టర్, మంథని మత్స్యశాఖ అధ్యక్షుడు పోతరవేని క్రాంతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మత్స్యకారుల పలు సమస్యలను మత్స్యశాఖ కమిషనర్ కు వివరించారు.ఈ క్రమంలో మంథని ( కే 8 ) సొసైటీకి సంబంధించిన నూతన సభ్యత్వాలు గత 2 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయని, ఆ నూతన సభ్యత్వాలను త్వరగా ఆమోదించవలసిందిగా కమిషనర్ ను కోరారు. అలాగే మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల బదులు నగదు పంపిణీ జరిగేలా చేసి, పలు మత్స్య కార్మికులకు సమస్యలు పరిష్కరించి, అండగా ఉండాలని కోరినట్లు పేర్కొన్నారు.

# క్రిప్టో కరెన్సీ మోసాలను ప్రభుత్వం అరికట్టాలి : యాదగిరి సునీల్‌రావు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** క్రిప్టో కరెన్సీలో వందల కోట్ల రూపాయలు చేతులు మారి చాలా మంది అమాయకులు నష్టపోయినట్లు వార్తలు రావడం బాధాకరమని, ఈ విషయంపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేసి తగిన చర్యలు తీసుకుని అరికట్టాలని మాజీ మేయర్ సునీల్‌రావు కోరారు. కరీంనగర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎంతో కష్టపడి సంపాదించుకున్న డబ్బును ఏదో ఒక ఆశ చూపి మోసం చేసి అమాయక ప్రజలను ముంచుతున్నారని వాపోపాయరు. క్రిప్టో కరెన్సీ మోసం చేసిన వారిపై పూర్తి స్థాయి విచారణ జరిపించి బాద్యులపై చర్యలు తీసుకోవాల్సిన బాద్యత ప్రభుత్వంపై ఉందని డిమాండ్ చేశారు. క్రిప్టో కరెన్సీ మోసం ద్వారా కరీంనగర్ జిల్లాలో 400 కోట్ల రూపాయల ఫ్రాడ్ జరిగి అమాయక ప్రజలు మోసపోయి డబ్బులు నష్టపోయారని వార్తల్లో వస్తున్నాయని అన్నారు. క్రిప్టో కరెన్సీ చేతులు మారడంలో కొంత మంది పేరుగల రాజకీయ నాయకులు ఉన్నట్లు సైతం వార్తల్లో రావడం జరిగిందన్నారు. ప్రజలను క్రిప్టో కరెన్సీ ద్వారా వందల కోట్ల మోసం చేసిన రాజకీయ నాయకులు ఏ పార్టీలో ఉన్నా ఎంతటి స్థాయి నాయకులైనా తప్పకుండా విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోసపోయిన అమాయక ప్రజల సొమ్మును రికవరీ చేసి ఇప్పించేలా ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. చాలా మంది బాధితులకు ప్రాంసరీ పేపర్లు, బ్లాంక్ చెక్కులను ఇచ్చి మోసాలకు పాల్పడ్డట్లు ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఇంకా ప్రజలను డబ్బులు ఇస్తామంటూ మభ్యపెడుతున్నారని తెలిపారు. దీనిపై సరైన విచారణ చేయాల్సిన బాద్యత బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై, పోలీసు శాఖపై ఉందని డిమాండ్ చేశారు. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, కరీంనగర్ వంటి ప్రాంతాలకు విస్తరించి క్రిప్టో కరెన్సీ మాయాజాలం లో ప్రజలు చిక్కుకుని మోస పోయారని వాపోయారు. ప్రాంసరీ నోట్లు, బాండ్లు, బ్లాంక్ చెక్కులు రాయించాల్సి వచ్చిందని బాధితుల పక్షాన పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో విచారణ చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. అప్పుడే మోసం వెనుక ఉన్న రాజకీయ మోసగాళ్ల దొంగల ముఠా బయటపడుతుందని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో బిజెపి మాజీ కార్పోరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన పోలీసు కానిస్టేబుల్




**ప్రజాపక్షం /జగిత్యాలరూరల్ :** అపద వస్తె రక్షణే కల్పించమే కాదు అనారోగ్యంతో అత్యవసర సమయంలో స్పందించడమే కాకుండా రక్త దానం చేసి ప్రాణాలు కూడా నిలబెట్టడం కూడా తెలుసు మా పోలిసు అన్నలకు అని మరోమారు నిరూపించారు. జగిత్యాల జిల్లా ఇటిక్యాల గ్రామానికి చెందిన అసం లక్ష్మ ణ్ (52) ప్లేట్‌లెట్స్ 13,000 కి పడిపోవడంతో అత్యవసరంగా ప్లేట్ లెట్స్ అవసరమైన పరిస్థితి ఏర్పడంతో జగిత్యాల క్యూ.ఆర్.టిలో పనిచేస్తున్న కానిస్టేబుల్ రాజ్ కుమార్ మానవత్వాన్ని చాటుతూ ప్లేట్ లెట్స్ దానం చేసి ఓ నిండు ప్రాణాన్ని కాపాడాడు. అత్యవసర సమయంలో స్పందించి ప్లేట్ లెట్స్ ను దానం చేసిన రాజ్ కుమార్‌కు ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా పోలీసు అధికారులు చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## చొప్పదండి ప్యాక్స్‌కు ఉత్తమ అవార్డు



**ప్రజాపక్షం/చొప్పదండిః** నాబార్డు 44వ వార్షికోత్సవం సంధర్భంగా చొప్పదండి పిఏసిఎస్‌కు బెస్ట్ ఫర్మెఫామింగ్ అవార్డు లభించింది. ఈ మేరకు హైదరాబాద్‌లో వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ చేతుల మీదుగా పురస్కారం లభించింది. సొసైటీ అధ్యక్షుడు వెల్మ మల్లారెడ్డి మాట్లాడుతూ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, చొప్పదండి సంఘానికి ఎల్ల వేళలలా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షుడు రవీందర్‌రావు, సీఈవో సత్యనారాయణ రావులు తోడ్పడినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అప్పులు తీసుకుని సకాలంలో తిరిగి చెల్లిస్తున్న రైతుల వల్లే సంఘానికి మంచి పేరు రావడం జరిగిందని చెప్పారు. సిబ్బంది అంకితబావంతో పనిచేస్తున్నారని కితాబిచ్చారు. ఈ సంధర్భంగా సిబ్బందిని అభినందించారు. కార్యక్రంలో ఉపాధ్యక్షుడు ముద్దం మల్లేశం, కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డిలు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ ఇళ్లు




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా చేస్తుందని పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ లబ్ది చేకూరే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ అన్నారు. మంగళవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించి చొప్పదండి ప్రకాష్, గడ్డం నరసయ్య, ఆకునూరి బాలరాజు మాట్లాడారు. లబ్ధిదారులను అన్ని విధాలుగా అధికారులు విచారణ చేసిన తరువాతనే అర్హులను ఎంపిక చేస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే అవకతవకలు జరిగాయని ఆ బుద్ధితోనే అవకతవకలు జరగాయని ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. ఆరోపణలు చేసే ముందు ఎంక్వైరీ చేసుకొని మాట్లాడాలని అన్నారు. పేదవారు మీ పార్టీలో ఉన్నా సరే రాకుంటే మమ్ముల్ని అడగాలే కానీ కాంగ్రెస్ పార్టీపై లేని పోనీ అబండాలు వేయద్దని మండిపడ్డారు. మా ఊరు మా బడి కి నిధులు మూడు సంవత్సరాల నుండి వస్తలేవని బిఆర్ ఎస్ నాయకులు ఆరోపణలు చేశారని సంవత్సరం నరకన్నా ముందు మీ ప్రభుత్వమే అధికారంలో ఉందని అప్పుడు ఏమి చేశారని ప్రశ్నించారు. మీ ప్రభుత్వం చేసిన అప్పులను ఒక్కొక్కటి తీర్చుకుంటూ పోతుందన్నారు. 1500 రూపాయలకే ఇసుక దొరికే విధంగా చొరవ చూపుతామని కలెక్టర్ చెప్పారని ఇసుక గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, లబ్ధిదారులు సంయమనం పాటించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, పేదవాళ్లకు ఇల్లు కట్టి ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. ఇందిరమ్మ కాలంలోనే ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు, భూమిలేని పేదలందరికీ భూమి ఇచ్చిందన్నారు. అదే ఆనవాయితీని ఇప్పటికీ కొనసాగిస్తుందన్నారు. మేము వచ్చిన తరువాతనే పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా ఇచ్చామని మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నారు అన్న మాటలను వెనక్కు తీసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు సిఫారసు చేసిన నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రభుత్వ యంత్రాంగం ప్రతి ఇంటికి వెళ్లి అర్హులా? కాదా అని పరిశీలించి ఇవ్వడం జరిగింది కానీ ఈయన కాంగ్రెస్ కార్యకర్త అని బిజెపి కార్యకర్త అని బిఆర్ఎస్ కార్యకర్త అని చూడలేదన్నారు. వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో పారదర్శకంగా ఉండాలని ముందే చెప్పారని అన్నారు. పేద ప్రజలకు రాజకీయ పార్టీలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైద్య శివప్రసాద్, ఆడెపు చంద్రకళ,ఆడెపు ప్రభాకర్. ఎల్లె లక్ష్మీ నారాయణ, రెడ్డినాయక్. నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, భీమారం శ్రీనివాస్,కమలాకర్ రావు, గడ్డం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరతను నివారించండి



**ప్రజాపక్షం/ముత్తారం :** మంథని నియోజకవర్గంలో ఉన్న ముత్తారం మండలంలో ఉన్న రైతులకు యూరి యా కొరత తీవ్రంగా ఉందని, కొరతను నివారించి, సకాలంలో రైతులకు అందించాలని సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ ప్రభుత్వ అధికారులను కోరారు. మంగళవారం ముత్తారం మండల సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వర్షా కాలం ప్రారంభమై రైతులు తమ వ్యవసాయ అవసరాలకు సరిపడా యూరియా దొరకక అనేక ఇబ్బందులు పడుతున్నారని, మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న రైతులకు సరిపడా యూరియా ను అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. *జూలై 17 న సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.* భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) పెద్దపల్లి జిల్లా మహాసభలు జూలై 17 న జిల్లా కేంద్రంలోని ఎస్ .ఎన్ గార్డెన్ లో జరుగుతాయని ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించి ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆయన అన్నారు. సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పార్టీ మహాసభలు నిర్వహించి నూతన నాయకత్వాన్ని ఎన్నుకుని భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు చేపట్టాలని సిపిఐ జాతీయ సమితి నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 17 న జరిగే జిల్లా మహాసభల్లో ముత్తారం మండల సిపిఐ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ మహాసభ లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన అన్నారు.ముత్తారం మండల సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ గాదె సమ్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ నాయకులు అల్లం ఓదేలు,గుండ విజయ్ కుమార్, రేగుంట మహేశ్, గంధం రాజయ్య,ముంజ సతీష్,సి.హెచ్. రాజ్ కుమార్,ఎం.చంద్రమౌళి, నల్లి శంకర్,జి.గంగయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ ఎస్ఐకి అభినందన




**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** మృదుస్వభావి ఫ్రెండ్లీ పోలీసు కు అసలైన నిర్వచనం తెలిపే ఆనాటి కాలంలోనే సుల్తానాబాద్ మండల ప్రజల మన్ననలు పొందిన సుల్తానాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రావణ్ కుమార్ జన్మదిన సందర్భంగా సుల్తానాబాద్ మండలంలోని కదంబ పూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోస్కుల సదయ్య ఎస్సై శ్రావణ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో ఘనంగా సత్కరించి బుకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే ఎస్ఐ శ్రావణ్ కుమార్ జీవితంలో ఉన్నత పదవులు అధిరోహించాలని సదయ్య అన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో అడ్డగోలుగా పుస్తకాల అమ్మకాలు!

### జిల్లా విద్యాశాఖ అధికారం ముడుపులకు కట్టుబడి ఉందా?




**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లాలో ప్రైవేటు పాఠశాలలు అడ్డగోలుగా పుస్తకాల అమ్మకాలు చేస్తున్నాయని జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిసిన తెలియనట్టు వ్యవహరిస్తుండడంతో జగిత్యాల జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్డుకు ప్రముఖ కళ్యాణ మండపంకుఎదురుగాఉన్న ఓ స్కూల్, గొల్లపెల్లి రోడ్డులో ఉన్న ఓ ప్రైవేటు స్కూల్ సంభందించిన పుస్తకాల షాపు ను పక్కన ఉన్న ఊరిలో ఏర్పాటు చేసి పుస్తకాల అమ్మకాలు కొనసాగిస్తున్నారని పలు వార్త పత్రికలలో వార్తలు వచ్చిన ఏ మాత్రం చలనం లేకపోవడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలపై పలు విద్యార్థి సంఘాలు జగిత్యాల జిల్లా విద్యాధికారి పిర్యాదు చేసిన అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. జగిత్యాల జిల్లా విద్యాశాఖఅధికారం ముడుపులకు కట్టుబడి ఉందా....? అనే విమర్శలు జిల్లాలో వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ పై చొరవ చూపి జిల్లాలో ప్రైవేటు పాఠశాలల పుస్తకాల అమ్మకంపై విచారణ జరిపి నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తూన్న విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## లక్ష్మికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు

**ప్రజాపక్షం / మందమర్రి :** చిర్రకుంట గ్రామానికి చెందిన ఆగిడి లక్ష్మి కి సిఎం రిలీఫ్ ఫండ్‌లో భాగంగా అరవై వేల రూపాయల చెక్కును అందజేశారు. మందమర్రి మండలంలో మంగళవారం చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రామచందర్, మాజీ సర్పంచ్ ఓద్నాల కొమురయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదల సంక్షేమం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తోందని, ఆగిడి లక్ష్మి కి సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కును అందజేశాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌సిఎస్ డైరెక్టర్ పెద్దల రాజయ్య, సీనియర్ నాయకులు కామెర బాలయ్య, దుర్గం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికునికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం / జన్నారం :** కామన్ పల్లి గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు కొలిమికుంట్ల రమణాచారి ప్రమాదంలో గాయపడటంతో తోటి గల్ఫ్ కార్మికులు ఆర్థిక సాయం అందజేశారు. కామన్ పల్లి గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి అధ్యక్షుడు కోడిజుట్టు నరేష్ ఆదేశాల మేరకు మంగళవారం వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి రమేష్, సభ్యులు సహకారంతో 17,800 రూపాయల ఆర్థిక సహాయాన్ని రమణాచారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పంచర్ల మల్లేష్, వంగాల శేఖర్, ఓడిపెల్లి అర్జున్, కొలిమికుంట్ల లక్ష్మీ పతి, జునుగురు భానుమూర్తి, సాట్లా సాయి శివ, తోటి కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నివారణ పోస్టర్ ఆవిష్కరించిన అధికారులు



**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు సిర్పూర్ టి ఆశ్రమ బాలికల పాఠశాలలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సత్యనారాయణ, ఎంఇఒ వేణు గోపాల్, ఎస్ఐ కమలాకర్ డ్రగ్స్ నివారణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల గదులు, వసతి గృహాలను పరిశీలించి శుభ్రత, భద్రతపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

# రాత్రి బైండోవర్ దౌర్జన్యం



**ప్రజాపక్షం / దండేపల్లి :** పోడు భూముల విషయంలో గిరిజన మహిళలను రాత్రి బైండోవర్ చేయడం అమానుషమని ఆదివాసి సేన మండిపడింది. అటవీ శాఖ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. మంగళవారం దండేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆదివాసులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివాసి సేన మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పెంద్రం శ్రీనివాస్ మాట్లాడుతూ రాము గూడకు చెందిన గిరిజన మహిళలను సోమవారం రాత్రి అటవీ అధికారులు బలవంతంగా తహసీల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చారు. ఇది చట్ట విరుద్ధమని, మహిళలని అని చూడకుండా దౌర్జన్యం చేశారని, భూముల విషయంలో భయభ్రాంతులకు గురిచేయడమేంటి? అని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు ముమ్మరం చేస్తామని హెచ్చరించారు. అటవీ అధికారులు క్షమాపణ చెప్పాలని, లేకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని చెప్పారు. తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జంగు జలపతి, ఆదిరావు, నారాయణ, భుజంగరావు, మాల్కు గంగు కిషన్, రమేష్ రాజు పాల్గొన్నారు.

# భూగర్భ గనుల్లో కార్మికుల హాజరు శాతం పెరగాలి



**ప్రజాపక్షం / మందమర్రి :** సింగరేణి భూగర్భ గనుల్లో కార్మికుల హాజరు శాతం పెంచాలని జిఎం దేవేందర్ సూచించారు. మంగళవారం మందమర్రి ఏరియాలో నిర్వహించిన ఫ్యామిలీ కౌన్సిలింగ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో మాదిరిగా ఉద్యోగ భద్రత ఇప్పుడు లేదని, కార్మికులు తప్పనిసరిగా హాజరై సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని చెప్పారు. 214 మందిలో 74 మంది కార్మికులు గైర్హాజరైన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులతో కౌన్సిలింగ్ నిర్వహించామని తెలిపారు. కనీసం నెలకు 20 మస్టారు హాజరయ్యేలా చూసుకోవాలని సూచించారు. సింగరేణి సంస్థ అందిస్తున్న సదుపాయాలు దేశంలో మరెక్కడా లేవని, ఉద్యోగులంతా ఆ విషయాన్ని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ పటేల్, సిఎంఒఎఐ అధ్యక్షుడు రమేష్, కెకె డిస్పెన్సరీ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, ఎఐటియుసి నాయకులు కందుల శ్రీనివాస్, సింగరేణి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పిల్లల, మహిళల భద్రత కోసం షీ టీమ్స్

### షీ టీమ్ ఇన్‌చార్జ్ ఇన్స్పెక్టర్ నరేష్



**ప్రజాపక్షం / మంచిర్యాల :** మహిళలు, బాలికల భద్రత కోసం షీ టీమ్ పనిచేస్తోందని మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఇన్‌చార్జ్ ఇన్స్పెక్టర్ నరేష్ తెలిపారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో షీ టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నరేష్ మాట్లాడుతూ మహిళల భద్రత, పిల్లల హక్కుల పరిరక్షణలో షీ టీమ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, ఫోక్సో చట్టం, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, సోషల్ మీడియా దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డయల్ 100, సైబర్ హెల్ప్ లైన్ 1930, రామగుండం షీ టీమ్ నంబర్ 6303923700 ద్వారా ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డ్రగ్స్ సేవించే వారు, మహిళలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి, కానిస్టేబుళ్లు శ్రావణ్, జ్యోతి, శ్రీలత, పాఠశాల హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాణహిత, పెద్దవాగు వరదలతో పత్తి పంటలకు భారీ నష్టం

**ప్రజాపక్షం / పెంచికలపేట :** కుమురం భీమ్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రాణహిత నది, పెద్ద వాగు వరదలు పొంగిపొర్లి వందలాది ఎకరాల పత్తి పంట నష్టపోయింది. మురళిగూడ, కమ్మర్గాం గ్రామ పంచాయతీల పరిధిలోని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడులు పెట్టిన పంటలు నీట మునిగి నష్టపోయామని, ఇప్పుడు ఎలా గట్టెక్కాలో తెలియడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. వరదల ప్రభావంతో సుమారు 400 ఎకరాల పత్తి పంట నాశనమైందని రైతులు తెలిపారు. ప్రతి ఏటా ఇలాంటి పరిస్థితులు ఎదురవుతుండటంతో రైతులు తీవ్ర సంక్షోభానికి లోనవుతున్నారు. పత్తి పరిశ్రమలపై ఆధారపడి ఉండే ఈ ప్రాంత ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ కార్మికులు, ఇతర లబ్ధిదారులు కూడా తీవ్రంగా ప్రభావితమవుతున్నారు. దీని ప్రభావం దీర్ఘకాలికంగా ఉండే అవకాశం ఉందని రైతులు తెలిపారు. వరదల ప్రభావాన్ని తగ్గించేందుకు నీటి నిర్వహణ విధానాల మెరుగుదల, వరద నియంత్రణ మౌలిక సదుపాయాల అభివృద్ధి అవసరమని రైతులు పేర్కొన్నారు. పంట భీమాపై అవగాహన కల్పించాలంటూ మండల వ్యవసాయ అధికారి మనీషాకు రాజ్ గోండ్ సేవా సమితి, రాయ్ సెంటర్, ఆదివాసి కోయ సంక్షేమ సంఘం, ప్రాణహిత వరద ముంపు ప్రాంత ప్రజలు వినతిపత్రం అందజేశారు.

## తల్లిని ఇంట్లోంచి గెంటివేసిన కొడుకులు.. ఫిర్యాదు

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** కొడుకులు, కోడళ్లు తనను పోషించక పోగా ఇంట్లోంచి కొట్టి గెంటి వేశారని సారంగపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన తులసి వెంకటవ్వ సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరిఅశోక్‌కుమార్‌ను ఆశ్రయించింది. ఆయన సాయం తో ఆర్డీవో మధుసూధన్‌కు మంగళవారం ఫిర్యాదు చేసింది. కొడుకులు విదేశాలకు వెళ్లి బాగా సంపాదిస్తున్న తనకు తిండి పెట్టక కొట్టి ఇంట్లోంచి వెళ్లగొట్టిన కొడుకులు జగన్, మహేష్ కోడల్లు గంగ, గౌతమిలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో మధుసూధన్ మాట్లాడుతూ వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి పిల్లలదేనని, లేని తీరుకు జైలుశిక్ష జరిమానాలు తప్పవని హెచ్చరించారు.

ఫిర్యా దు మేరకు ఆ ఇద్దరు కొడుకులు, కోడళ్లపై వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం౦ సెక్షన్2(బి) సెక్షన్ 4(1), సెక్షన్ 24 ప్రకారం కేసు నమోదుకు ఆదేశించారు. సీనియర్ సీటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరిఅశోక్‌కుమార్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కౌన్సిలింగ్ అధికారి పి.సి హన్మంతరెడ్డి , ప్రతినిధులు వెల్ముల ప్రకాష్‌రావు, దిండిగాల విఠల్ , సత్యనారాయణ ఉన్నారు

## ఆర్‌కె 5 గనిలో దొంగల బీభత్సం

### రాళ్ల దాడిలో సెక్యూరిటీ గార్డులకు గాయాలు

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కె 5 గనిలో సోమవారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. రెండవ బదిలీలో విధులు నిర్వర్తిస్తున్న సెక్యూరిటీ సిబ్బందిపై దుండగులు రాళ్ల వర్షం కురిపించారు. ఈ దాడిలో ఇద్దరు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు గాయపడ్డారు. ఎంటిఎఫ్, ఎసిటిసి సిబ్బంది చాకచక్యంగా స్పందించి ముగ్గురు దొంగలను పట్టుకున్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్టు తెలిపారు. పట్టుబడిన వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సంస్థ ఆస్తులు రక్షించడంలో కీలకపాత్ర పోషించిన సెక్యూరిటీ సిబ్బందిని ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి అభినందించారు.

## పిఆర్‌సి అమలు చేయాలి: జె శ్రీనివాస్

**ప్రజాపక్షం / తిర్యాని :** ఉద్యోగ ఉపాధ్యాయుల పిఆర్‌సిని తక్షణమే అమలు చేయాలని తిర్యాని మండల పిఆర్‌టియు టిఎస్ అధ్యక్షుడు జె. శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో పిఆర్‌టియు టిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 317 జిఒ ద్వారా స్థానికత కోల్పోయిన వారికి స్థానిక జిల్లాలోనే పోస్టింగ్ ఇవ్వాలి. సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలి. పెండింగ్ డిఎలు వెంటనే చెల్లించాలి. కెజిబివి, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. వేంకటేశ్వరరావు, జిల్లా నాయకులు సాంభశివరావు, అమరందర్ రెడ్డి, తిరుపతి, సోమశేఖర్, దత్తు మూర్తి, లెవన్ కుమార్, మంజుల పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేకంగా డ్రైవ్



**ప్రజాపక్షం / మంచిర్యాల ప్రతినిధి :** వాహనాలకు తప్పనిసరిగా సరైన నెంబర్ ప్లేట్లు ఉండాలని మంచిర్యాల ఎసిపి ఆర్. ప్రకాష్ చెప్పారు. మంగళవారం జిల్లా కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కాలేజ్ రోడ్ సహా పలు ప్రాంతాల్లో పట్టణ సిఐ ప్రమోద్ రావు నేతృత్వంలో వాహనాల తనిఖీలు చేశారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేకంగా డ్రైవ్ చేస్తున్నాం. పట్టుబడిన వాహనాలకు అక్కడికక్కడే నెంబర్ ప్లేట్ ఫిట్ చేయించి ఫైన్లు వేస్తున్నాం అని ఎసిపి తెలిపారు. నెంబర్ ట్యాంపరింగ్‌కు పాల్పడే వారిపై చీటింగ్ కేసులు పెడుతున్నట్టు చెప్పారు. నాలుగు అంకెల నెంబర్లను రెండు అంకెలుగా మార్చి వాహనాలు నడిపే వారిని గుర్తించి కేసులు నమోదుచేస్తున్నాం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు స్మార్ట్ టివి బహుకరణ



**ప్రజాపక్షం / జన్నారం :** ధర్మారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్మార్ట్ టివి ని అందించారు. జన్నారం మండలానికి చెందిన ధర్మారం పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న జాదవ్ కృష్ణవేణి, మనోజ్ దంపతులు తమ కుమార్తె శ్రీకృతి పుట్టినరోజు సందర్భంగా టివిని బహుకరించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే సాధనాలను అందించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. విద్యార్థులు సాంకేతికతను నేర్చుకోవడంలో ఇది సహాయకారిగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎంబడి సత్తన్న, ఉపాధ్యాయులు సాత్పడి నర్సయ్య, సాదుల నర్సయ్య, మేతరి నాగన్న, వాలంటీర్లు బట్టారి కృష్ణవేణి, పావని, అటెండర్ గొల్లపల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తాగుతూ పట్టుబడ్డ యువకుడు

**ప్రజాపక్షం / నెన్నెల :** నెన్నెల్ మండలంలోని జెండా వెంకటాపురంలో గంజాయి తాగుతున్న యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్రామానికి చెందిన ఎస్కూరి శశి కుమార్ మంగళవారం ఉదయం మామిడి తోటలో గంజాయి సేవిస్తున్నాడన్న సమాచారం మేరకు నెన్నెల పోలీసులు అక్కడికి వెళ్లి అతన్ని పట్టుకున్నారు. అతని వద్ద 130 గ్రాముల గంజాయి లభ్యమయ్యింది. దీంతో శశి కుమార్‌ను నెన్నెల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గంజాయిని భీమారం మండలానికి చెందిన ఆకుదరి రాకేష్ నుండి కొనుగోలు చేసినట్లు అతడు వెల్లడించాడు. ఈ మేరకు నెన్నెల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.

యూరియా వాడకం తగ్గించాలి..

# నానో యూరియాను వాడుకోవాలి : అంజి ప్రసాద్



**ప్రజాపక్షం/సోన్ :** మండలంలోని కూచన్ పల్లి,బొప్పరం,వెల్మల్ గ్రామాలలో గల రైతుల యొక్క పంటలను మంగళవారం డిఏఓ అంజి ప్రసాద్,ఏడిఏ విద్యాసాగర్ లు మండల వ్యవసాయ అధికారి గొల్లపల్లి వినోద్ కుమార్ లతో కలిసి రైతుల క్షేత్రాలను సదర్శించారు.రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు.అవసరం మేరకే యూరియాను వాడాలని,నానో యూరియా నానో డిఏపి ల ప్రాముఖ్యతను వివరించారు.కూచన్‌పల్లి కి చెందినటువంటి చిలారి నవీన్ ఆర్గానిక్స్ తో సాగు చేస్తున్నటువంటి కూరగాయ క్షేత్రాన్ని సందర్శించి,జీవామృతం తయారు చేసే విధానం గురించి రైతుకు వివరించారు.అనతరం వెల్మల్ లో గల ఫర్టిలైజర్ షాపులను సందర్శించి తగిన సూచనలు చేశారు.

# ఎఎస్‌పి ఆదేశాల మేరకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం..



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా మండలంలోని మహాగాం గ్రామంలో రూరల్ పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహించారు.ఏఎస్పీ అవినాష్ కుమార్,సిఐ నైలు ఆధ్వర్యంలో పోలీసులు ఇంటింటిని తనిఖీ చేశారు.సరైన పత్రాలు లేని 104 బైక్‌లు,7ఆటోలను సీజ్ చేశారు.ప్రజలకు భరోసా కల్పించేందుకే పోలీసు శాఖ నిరంతరం కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తుందని సిఐ నైలు తెలిపారు.సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.అనుమానిత వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలి..



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణంలో గల వాసవి మాత ఆలయంలో పట్టణ దుకాణనాల వ్యాపారస్తులకు ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించిన ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ పట్టణ వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ప్లాస్టిక్ వస్తువులు కవర్లను కొనుగోలు చేయకూడదని వాటి వల్ల పర్యావరణం చెడిపోయి అనేక సమస్యలు వస్తాయని వ్యాపారస్తులు పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరు గమనించాలని ప్లాస్టిక్ వస్తువులను విక్రయించిన కొనుగోలు చేసిన చట్టా ప్రకారం చర్యలు ఉంటాయని,ప్లాస్టిక్ పెరుగన్నంతిని రోడ్డు పైన సంచరించే జంతువులు చనిపోతాయని,పట్టణంలో ఉన్న నాళాల్లో ప్లాస్టిక్ కవర్ల వ్యర్థాల వల్ల నీరు కలుషితమవుతుందని ప్లాస్టిక్ వ్యర్థాలు నాలాల్లో ఇరుక్కుని మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని,ప్లాస్టిక్ కవర్లలో ఉన్న వస్తువులు తినడం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తాయని,అలా రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలంటే ప్లాస్టిక్ వాడకండి తగ్గించి పెడతాలు ఎక్కువగా ఉండకుండా చూసుకోవాలని అన్నారు.పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్,బుచ్చన్న,జితేందర్,యాదగిరి,పట్టణ వ్యాపారస్థులు మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలల్లో త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలి



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** ఐటిడిఎ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ కోరారు. మంగళవారం ఉట్నూర్ ఐటిడిఎ కార్యాలయంలో ఐటిడిఎ పిఒ కుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసి పలుసూచనలు చేశారు. వసతి గృహాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, దోమలు ఈగల నివారణకు చర్యలు తీసుకోవాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందేలా చూడాలని వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన పిఒ తక్షణమే విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి మండల కమిటీ సభ్యులు అడ్వకేట్ సోనేరావ్, సోయం సత్పత్ రావు, తోడసం రమేష్, కనక తిరుపతి పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

డా. లోకనాథ్ రెడ్డి




**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకనాథ్ రెడ్డి సూచించారు. మంగళవారం ఆర్‌కె 7 గనిలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశాల మేరకు గనిలో పని చేసే ఉద్యోగులకు వర్షాకాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై సూచనలు చేశారు. డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు టైగర్ దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని చెప్పారు. ఈ దోమలు పగటి పూటే కుడతాయని, దోమ కాటుకు గురైన ఐదు నుండి ఎనిమిది రోజులకు లక్షణాలు బయటపడతాయని వివరించారు. డెంగ్యూకు టీకా అందుబాటులో లేదని, కాబట్టి నివారణే మెరుగైన మార్గమన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీటి ట్యాంకులకు మూతలు వేసి, వారం రోజులకు ఒకసారి శుభ్రం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ జె. తిరుపతి, గుర్తింపు సంఘం వైస్ ప్రెసిడెంట్ కొట్టి కిషన్ రావు, రక్షణ అధికారి సంతోష్ రావు, ఇంజనీర్లు ప్రవీణ్, సుధీర్, వెంటిలేషన్ ఆఫీసర్ జగదీష్ రావు, అండర్ మేనేజర్లు రవీందర్, రాము, రాజు, పిట్ సెక్రటరీ మారెపల్లి సారయ్య పాల్గొన్నారు.

# అర్హులైన పునరావాస ప్రజలకు అవసరమైన భూమి సర్వే

:ఆర్డీవో రత్న కళ్యాణి..



**ప్రజాపక్షం/కడెం :** కవ్వాల్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో ఉన్న రాంపూర్,మైసంపేట గ్రామలను కడెం మండలం ధర్మాజీపేట మద్దిపడగ మధ్యలో వారి నివాసాలకే ప్రభుత్వ భూములు కేటాయించి ఇల్లు కట్టించిన ప్రభుత్వం ఇప్పుడు వారికి అవసరమైన భూ సేకరణ కొరకై సర్వే నిర్వహించారు.ఖానాపూర్ నియోజకవర్గం కడెం మండలం నచ్చన్ ఎల్లాపూర్ గ్రామ శివారులో భూ హద్దులను గుర్తించేందుకే రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టినట్లు ఆర్డీవో రత్న కళ్యాణి తెలిపారు.కడెం మండలం నచ్చన్ ఎల్లాపూర్ గ్రామ శివారులో జరుగుతున్న రెవెన్యూ భూ సర్వే ప్రదేశాన్ని నిర్మల్ ఆర్డీవో రత్న కళ్యాణి మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ,2015 సంవత్సరంలో అటవీ శాఖ భూములను పునరావాస గ్రామాల ప్రజల ప్రయోజనాల కొరకు డీనోటిపై చేసి రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు చెప్పారు.రాంపూర్,మైసంపేట్ పునరావాస గ్రామాల ప్రజలకు చట్ట ప్రకారం భూములు పంచేందుకు అర్హులను గుర్తించామని అన్నారు.ఈ భూ ముల తుది హద్దులను గుర్తించేందుకే అధికారులు సర్వే చేపట్టారని తెలిపారు.ఈ సర్వేపై ప్రజలెవరూ ఆందోళన చెందవద్దన్నారు.భూ సర్వేకు సంబంధించి సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించాలని తెలిపారు.భూ హదుల గుర్తింపు సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కడం ఎమ్మార్వో ప్రభాకర్,ఖానాపూర్ ఎమ్మార్వో సూజాత,అటవీ శాఖ అధికారులు పోలీసు వారు పాల్గొన్నారు.



# బిసి ప్రజా ఫ్రంట్ ధర్నాలో మండల నాయకులు

**ప్రజాపక్షం / జన్నారం :** హైదరాబాద్‌లో నిర్వహించిన బీసీ ప్రజా ఫ్రంట్ ధర్నాలో జన్నారం మండలానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్, కమ్మల విజయ ధర్మ కూడల శ్రీధర్ రావు ఈ ధర్నాలో పాల్గొన్నారు. బిసి సంఘాల నేతలు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, బిసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలేరమ్మ బోనాల జాతర



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** సిసిసి ఆర్‌కె 5 కాలనీలో పోలేరమ్మ బోనాల జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. రెల్లీ కుల సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఆర్‌కె 5 కాలనీ బ్యారెక్ నుంచి పోలేరమ్మ ఆలయం వరకు ఊరేగింపుగా బయలుదేరి డప్పు చప్పుళ్ల నడుమ శివసత్తుల పునకాలు, నృత్యాలు హోరెత్తించాయి. పోతరాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రెల్లీ మహిళలు బోనాలు ఎత్తుకొని తమ కులదైవమైన పోలేరమ్మకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రెల్లీ కుల సేవా సంఘం సభ్యులు సింహాచలం, పాల్, ఈశ్వర్ రావు, ఎల్లయ్య, శ్రీనివాస్, రాజు, అప్పారావు, కనకరాజు, సత్తిబాబు, బీ అప్పారావు, త్రిమూర్తులు, లక్ష్మయ్య, గంగా, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ జీవితం ఇష్టంలేక విద్యార్థి ఆత్మహత్య

**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** ఆసిఫాబాద్‌లోని పిజిటి జూనియర్ కాలేజీలో చదువుతున్న విద్యార్థి హాస్టల్ జీవితం ఇష్టం లేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సిర్పూర్ టి మండలంలోని మేడిపల్లి లింబుగూడకు చెందిన బర్సూరి యాదవ్ కుమారుడు శేఖర్ (17) ఇటీవలే ఇంటర్ మొదటి సంవత్సరం చదవడానికి ఆసిఫాబాద్ పిజిటి జూనియర్ కాలేజీలో చేరాడు. హాస్టల్‌లో ఉండడం ఇష్టం లేకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై మంగళవారం ఉదయం స్వగ్రామంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై శేఖర్ తండ్రి యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కడం హై స్కూల్ లో బాలశక్తి శిబిరం ఏర్పాటు..



**ప్రజాపక్షం/కడం :** నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వయంగా రూపొందించిన బాలశక్తి కార్యక్రమం నిర్వహణలో భాగంగా స్థానిక ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు బాలశక్తి శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఫర్జానా బేగం మాట్లాడుతూ ఆరోగ్యం,ఆర్థిక అఓరాస్యత,క్షేత్ర పర్యటన అనుభవాలు,నైపుణ్యాభివృద్ధి సాధికారత మొదలగు అంశాలలో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు.ప్రతి విద్యార్థి యొక్క హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం,విద్యార్థులలో జీవన నైపుణ్యాలను కల్పించడం బాలశక్తి కార్యక్రమం ప్రధాన లక్ష్యాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి,ఫార్మసిస్ట్ ప్రశాంతి,ఆరోగ్య సిబ్బంది సరిత తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో విపాసన మెడిటేషన్ కార్యక్రమం..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణం లోని మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విపాసన మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు,ఉపాధ్యాయులకు ధ్యానంపై అవగాహన కల్పించే కార్యక్రమాలు జరిగాయి.శ్వాసపై ధ్యాసతో ఏకాగ్రత ఈ కార్యక్రమంలో ఆనాపానా(శ్వాస మీద ధ్యాస) మెడిటేషన్ పద్ధతిని వివరించారు.దీనివల్ల కలిగే లాభాలను,అది విద్యార్థులకు చదువులో శ్రద్ధ వహించడానికి,ఏకాగ్రతను పెంపొందించుకోవడానికి ఏ విధంగా ఉపయోగపడుతుందో విపాసన మెడిటేషన్ సెంటర్ ప్రతినిధులు విశదీకరించారు.విద్యార్థులు శ్రద్ధగా మెడిటేషన్ సాధన చేసి,ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఉపాధ్యాయులకు కూడా శిక్షణ విద్యార్థులతో పాటు,పాఠశాల ఉపాధ్యాయులకు కూడా మెడిటేషన్ పట్ల శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం విద్యార్థులు,ఉపాధ్యాయులలో మానసిక ప్రశాంతత,ఏకాగ్రత పెంపొందించడంలో తోడ్పడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిద్ధ పద్మ,విపాసన మెడిటేషన్ సెంటర్ ప్రతినిధులు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్,గంజాయిపై ఎస్పీ సీరియస్..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అండర్ ఇన్వెస్టిగేషన్(యుఐ) కేసుల పురోగతిపై జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ నేడు జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.కేసుల విచారణలో వేగం పెంచాలని,ట్రాఫిక్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని,ముఖ్యంగా గంజాయి వినియోగంపై కఠినంగా వ్యవహరించాలని ఆమె ఆదేశించారు.

**కేసుల విచారణలో అలసత్వం వద్దు ..**

సమావేశంలో ఎస్పీ జానకీ షర్మిల, మిస్సింగ్ కేసులు,అలాగే బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 194 కింద నమోదైన కేసుల పురోగతిపై ప్రత్యేకంగా ఆరా తీశారు.ప్రతి కేసుపై సమగ్ర విచారణ జరిపి,దర్యాప్తును సమగ్ర విచారణ జరిపి,దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో సమర్థవంతంగా సమర్పించాలి,అని ఆమె స్పష్టం చేశారు.విచారణలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.అన్ని పెండింగ్ కేసులనునిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని,ప్రతి కేసుపై సమగ్ర నివేదికను సమర్పించాలని ఇన్స్పెక్టర్లు,ఎస్.హెచ్.ఓ లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్తో పాటు భైంసా ఏఎస్పీ అవినాష కుమార్ ,నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన,ఇన్స్పెక్టర్లు,జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.ఓలు హాజరయ్యారు.

## ఆల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా మెహేంది ఉత్సవ్ బోనాల జాతర..



ప్రజాపక్షం/భైంసా : భైంసా పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఈ రోజు మెహేంది ఉత్సవ్,బోనాల పండుగ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయమైన దుస్తులు ధరించి పండగ వాతావరణాన్ని నెలకొల్పారు.ఈ కార్యక్రమనికి ముఖ్య తిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు.అనంతరం విద్యార్థులు డోలు వాయిద్యాలతో పోతురాజుల నాట్య విన్యాసాలతో బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు.బోనాల పండగ విశిష్టత గురించి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సంస్కృతి సాంప్రదాయాలకు పెట్టినిల్లని,ప్రతి ఒక్క విద్యార్థి ఎంత ఉన్నత విద్యలు చదివిన మన దేశ సంస్కృతి సాంప్రదాయాలు సనాతన ధర్మాలు మరిచిపోకూడదని అన్నారు.విద్యార్థులకు మన పండుగల పట్ల అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని మాట్లాడారు.మెహేంది విశిష్టత గురించి పలు విద్యార్థులు మాట్లాడుతూ ఆషాడ మాసంలో ఆడవాళ్లకు అత్యంత ప్రీతికరమైన మైదాకు పెట్టుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హెచ్‌సిఎ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి..

### టి.సి.ఎ నిర్మల్ జిల్లా కోచ్ రామరాజు..



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : కొన్ని ఏళ్లుగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ)లో అవినీతి ఆరోపణలు ఎదురుకుంటున్న బాధ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్మల్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం పిర్యాదు చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్ మోహన్ రావ్,ఆదిలాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కె.ప్రదీప్ పై గత కొన్ని ఏళ్లుగా చేస్తున్న అవినీతి అక్రమాలు,నిధులు దుర్వినియోగంపై,తక్షణమే విచారణ చేపట్టి శాఖ పరమైన పాలు చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేయటం జరిగిందని వారు తెలిపారు.గత 20 సంవత్సరాలుగా బీసీసీఐ,హెచ్‌సిఏ అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధులను,జిల్లాలోని క్రికెట్ క్లబ్ ల అభివృద్ధి కి గాను,క్రీడాకారుల సంక్షేమం కోసం ఉపయోగివంచకుండా ఎసిఏ కార్యదర్శి ప్రదీప్ దుర్వినియోగనికి పాలు పడినట్లు బలమైన ఆరోపణలు ఉన్నాయన్నారు.హెచ్‌సిఏ బాద్యుల అవినీతి అక్రమాల వలన బాద్యుల అవినీతి అక్రమాల వలన యువ క్రికెటర్ల భవిష్యత్తు ప్రశ్నర్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు..ఇప్పటికైనా ప్రభుత్వ రంగ సంస్థలు కలుగ చేసుకుని అవినీతి,అక్రమాలకు పాల్పడుతున్న జగన్ మోహన్‌రావ్,హాకా బాధ్యలని పూర్తి స్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిర్యాదులో పేర్కొన్నట్లు జిల్లా కోచ్ రామరాజు,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి నరోత్తమ్ రెడ్డి,టిసిఏ మెంబెర్స్ మణికంఠ,చాణక్య వివరించారు.

## గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు..

### వివరాలు వెల్లడించిన భైంసా ఏ ఎస్పీ అవినాష్ కుమార్ ..



ప్రజాపక్షం/భైంసా : భైంసా పట్టణంలో పోలీస్ స్టేషన్లో ఏఎస్పీ అవినాష్ మాట్లాడుతూ షేక్ అహ్మెద్ అను వ్యక్తి భైంసాలో ని గాంధీ గంజ్ మార్కెట్ ఏరియాలో ఈ రోజు ఉదయం సుమారు 10.30 నుండి 12 గంటల సమయంలో నిషేధిత ఎండు గంజాయిని అక్కడ అమ్మడానికి తీసుకునివస్తున్నాడు అని నమ్మదగిన సమాచారము రాగా సీఐ గోపీనాథ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,భైంసా టౌన్ అదేశాల మేరకు నవనీత్ రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్,భైంసా టౌన్ తన సిబ్బందితో అట్టి ప్రదేశానికి చేరుకొగా అక్కడ గాంధి గంజ్ గేటు సమీపములోని ఒక గోడ చాటున చేతిలో ప్లాస్టిక్ కవర్ లు పట్టుకుని ఇద్దరు వ్యక్తులు నిలబడి ఉన్నారు.పోలీస్ వారిని చూసి వారిద్దరూ అట్టి ప్లాస్టిక్ కవర్లు అక్కడే పడేసి పారిపోతుండగా పోలీస్ వారు వారిని వెంబడించి పట్టుకొని వారిని తమ ఆధీనంలోకి తీసుకున్నారని,వీరు ఇద్దరు మహారాష్ట్రాల నుండి గంజాయిని తీసుకొని వచ్చి భైంసా పట్టణంలో సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గంజాయి అమ్ముతున్నారని,వీరి ఇద్దరి పై గతం లో కూడా కేసులు నమోదు అయ్యాయని,వీరిద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపించడం జరిగినది అని భైంసా ఏఎస్పీ అవినాష్ తెలిపారు.షేక్ అహ్మద్(36),మజీద్ ఖాన్ (36) ఈ విధముగా ఎవరైనా గంజాయి అమ్మితే వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాము అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ అవినాష్ కుమార్ సిఐ గోపీనాథ్,ఎస్సైలు నవనీత్ రెడ్డి,పోలీస్,సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో కాంగ్రెస్ 'స్థానికం'గా నిలబడేనా?

### నేడు ఉమ్మడి జిల్లా ఇంచార్జిగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రాక

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: కరీంనగర్ కాంగ్రెస్ నియోజకవర్గంలో వింత పరిస్థితులు నెలకొన్నాయి. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులున్నప్పటికీ నియోజకవర్గంలో సమన్వయ లోపం స్పష్టమవుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ కరీంనగర్ నియోజకవర్గంపై పట్టింపు లేకపోవడంతోనే ఇక్కడ అధికారం దక్కలేదనే విమర్శలున్నాయి. ఇప్పటి వరకు ఉన్న కరీంనగర్ కాంగ్రెస్ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్‌ను పార్టీ అధిష్టానం సస్పెండ్ చేయగా సమన్వయం చేసే దిక్కు లేదు. కరీంనగర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు వేయకపోగా అర్హులైన పేదలకు మంజూరు చేయలేదు. ఇప్పటివరకు ఇరువురు ఇంచార్జి మంత్రులు, టిపిసిసి నేతలుగా ఇంచార్జిలుగా మారినా కరీంనగర్ కాంగ్రెస్‌లో పరిస్థితులు మారడం లేదు. తాజాగా పిసిసి అధికార ప్రతినిధి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌ను కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు ఇంచార్జిగా నియమించారు. బుధవారం ఆయన కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఉమ్మడి జిల్లా మంత్రులతో పాటు కార్యకర్తలతో సమావేశం కానున్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో కనీసం ఇంచార్జి నియమించలేని పరిస్థితి నెలకొనడం పార్టీకి ఇబ్బందికరంగా మారింది. తొలగించిన కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జిని కొనసాగిస్తారా? కొత్త ఇంచార్జిని నియమిస్తారా? అనే అంశంపై నేడు స్పష్టత వచ్చే అవకాశం ఉంది..కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి విషయంలో టిపిసిసి నేతలకు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించినట్లు తెలిసింది. ఆ విషయంలో ఒక క్లారిటీ వచ్చిందని నేతలు చర్చించుకుంటున్నారు. కరీంనగర్‌లో ఉన్నత విద్యావంతుడిని నియోజకవర్గ ఇంచార్జిగా నియమించే అవకాశం లేకపోలేదు.

## చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్లలో పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు..

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్..



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : జిల్లాలోని చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్ల(సిసిఐఎస్) లో వసతి పొందుతున్న చిన్నారులకు ఆరోగ్యశ్రీ పథకం వర్తింపజేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు.ఈ మేరకు జిల్లాలోని 44 మంది అనాథ చిన్నారులకు ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయనున్నట్లు చెప్పారు.దీంతో వారు ప్రభుత్వంతో పాటు గుర్తింపు పొందిన ప్రైవేటు ఆసుపత్రుల్లో కూడా ఏకంగా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు పొందే అర్హత కలిగారని తెలిపారు.హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో అనాథ చిన్నారులకు ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేసిన రెండవ జిల్లా నిర్మల్ కావడం గర్వకారణమన్నారు.

## గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో వన మహోత్సవం అదనపు కలెక్టర్



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో వన మహోత్సవం వాతావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) ఫైజాన్ అహ్మద్ పిలుపునిచ్చారు.జిల్లా యువజన,క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఖానాపూర్ గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో మంగళవారం వనమహోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మొక్కలు నాటారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..భవిష్యత్ తరాలకు సురక్షిత పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి,ఖానాపూర్ మున్సిపల కమిషనర్ సుందర్ సింగ్,సిబ్బంది,పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి..



ప్రజాపక్షం/సోన్ : సోన్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి టి.రామారావు సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో అన్ని సౌకర్యాలు మెరుగుపరిచి,విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని,పాఠశాల అభివృద్ధికి తగిన ప్రణాళికలు రూపొందించుకునాలని ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులకు సూచించారు.అదేవిధంగా పాఠశాల నమోదు వివరాలు తెలుసుకొని విద్యార్థుల నమోదు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.మధ్యాహ్న భోజనాన్ని వండు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని,వర్షాకాలం కాబట్టి మధ్యాహ్న భోజనం తయారీలో సరైన శ్రద్ధ వహించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమన్వయకర్తలు నర్సయ్య, లింబాద్రి, మండల విద్యాధికారి తొడిశెట్టి పరమేశ్వర్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆరాధన,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల దృష్టి మరల్చడానికే ఈ చౌకబారు విమర్శలు

ప్రజాపక్షం/భీమ్‌గల్: జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి నియోజకవర్గంలో తన ఆధిపత్యాన్ని నిరుపించుకోవడానికే మాజీమంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డిపై చౌకబారు విమర్శలు చేస్తున్నాడని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.మంగళవారం నాడు వేల్పూర్ మండల కేంద్రంలోని వేముల ప్రశాంత్ రెడ్డి నివాసంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ నాగంపేట్ శేఖర్‌రెడ్డి మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలుపోందడానికి రేవంత్‌రెడ్డితో అమలు కాని హామీలను ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజల దృష్టి మరల్చడానికి ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు.ఎన్నికల్లో ఇచ్చిన మాటప్రకారం గల్ఫ్‌బోర్డు ఏర్పాటు,వారికోసం టోల్‌ఫ్రీ నెంబర్‌ను వ్యవస్థను పెట్టాలని ,ఐదులక్షల ఎక్స్‌గ్రేషియా వారి కుటుంభాలను అందజేయాలని ఎమ్మెల్యే ప్రశ్నించడం ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఆయన బాద్యత అని గుర్తు చేశారు.ఈ నెల 17న కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ఇంటికి గల్ఫ్ బాధిత కుటుంభాలతో వస్తాన్న మోహన్ రెడ్డి సవాల్‌కు మేము సిద్ధంఅని తెలిపారు.వారికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కల్లిబోల్లి మా టలు చెప్పి మభ్యపెట్టడం ప్రజలందరు చూస్తున్నారని హామీలు నెవెర్చలేకపోతే ప్రజలకు క్షమాపన చెప్పి రాజకీయ సన్యాసం తీసుకుంటాడా మోహన్‌రెడ్డి అని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నా యకులు నాగధర్‌రెడ్డి, దే వేంధర్,ఏలీయ,నర్సారెడ్డి, రవి,శర్మనాయక్,డోల్లా రాజేశ్వర్ తదితరలు పాల్గోన్నారు.

## అయ్యప్ప ఆలయానికి నిధులు ఇప్పించండి



ప్రజాపక్షం / నందిపేట్ : నందిపేట్ మండల కేంద్రానికి సమీపం లో ఉన్న కేదారేశ్వర ఆశ్రమంలో నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయం పూ ర్తి చేయడానికి నిధులు ఇప్పించాలని ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్ రెడ్డిని మండల అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఆయనను కోరారు. గత రెండేళ్ల క్రితం విరాళాలు సేకరించి ఆలయ నిర్మాణ పనులు అయ్యప్ప సేవా సమితి సభ్యులు ప్రారంభించారు. అందుకే ఆలయ నిర్మాణానికి తగినన్ని నిదులు మంజూరు చేయాలని అయ్యప్ప సేవా సమితి సభ్యులు వినయ్ రెడ్డిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

## ప్రై'వేటు' దోపిడీ..!

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : మండలంలోని ఓ ప్రైవేటు పాఠశాల బుక్స్,స్కూల్ డ్రెస్ పేరు మీద వ్యాపారం చేస్తున్నారని ఎల్లారెడ్డిపేట మండల బీజేపి మండల కార్యదర్శి దాసరిగణేష్ మండిపడ్డారు. పాఠశాల యాజమాన్యం మరో థర్డ్ పార్టీ బుక్‌స్టాల్ స్టేషనరీ పేరుపై స్కూల్ డ్రెస్సులు అమ్ముతున్నారని ఆరోపించారు.పేదవాళ్ళు కొనుక్కునే విధంగా ధరలు లేవని పేదవాళ్ళను పెద్దోళ్ళకు దోచిపెడుతున్నాయని మండిపడ్డారు. త్వరలోనే వారి వివరాలు బయటపెడతామని హెచ్చరించారు.స్కూల్ యాజమాన్యం పై ఆదారాలతో మండల విద్యాధికారి దృష్టికి తీసుకువెళతామని వారిపై చర్యలు తీసుకోవాలని కోరతామని మీడియాతో పేర్కొన్నారు.

## జిపి కార్మికుల సమస్యలపై డిపిఒకు వినతి



ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి : గ్రామపంచాయతీ స్థానిక సమస్యలపై జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావుకు తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దాసు, జిల్లా అధ్యక్షులు శ్యాంసన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెపి గంగాధర్ కలిసి వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు దాసు, శ్యాంసన్‌లు మాట్లాడుతూ తక్కువ వేతనాలతో తమ ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా ప్రజారాజ్యం కోసం పని చేస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డీపీఓను కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. డీపీఓను కలిసిన వారిలో జిల్లా నాయకులు పోశెట్టి, భారతి, గంగాధర్, కార్మికులు ప్రభాకర్, నర్సయ్య, లక్ష్మ ణ్ ఉన్నారు.

## దుండగులను కఠినంగా శిక్షించాలి

ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి : సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చందునాయక్ మంగళవారం ఉదయం మలక్‌పేట్‌లోని శాతవహన పార్కులో వాకింగ్ చేస్తున్న సమయంలో చందునాయక్‌పై కాల్పులు జరిపి హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. అనునిత్యం పేదల పక్షాన నిలబడి పని చేసే వారిపై దాడి చేసి చంపడందుర్మార్గమని సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రసీదు అందజేసిన పివిఆర్



ప్రజాపక్షం / ఆర్మూర్ : మునిసిపల్ కేంద్రంలోని 24వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా బేస్మెంట్ లెవల్ పేమెంట్ లక్ష రూపాయలు రసీదును లబ్దిదారుడికి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్ కమార్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం ఆమె భర్తకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి వేగంగా అడుగులు పడుతున్నాయని, పేద వర్గాల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతుందని పేదలకు సొంతింటి కలను సాకారం చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఒకవేళ అనర్హులకు ఇళ్లు కేటాయించబడినట్లు తేలితే వెంటనే ఇందిరమ్మ కమిటికి తెలియజేసి, ఆ స్థానంలో అర్హులైన వారికి గృహం మంజూరు చేయాలని ఆదేశించారు. పథకంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ సాయిబాబా గౌడ్, ఖాందేష్ శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్లు ఆకుల రాము, ఇట్టెడి నర్సారెడ్డి, శాల ప్రసాద్, నాయకులు కొంతం మురళి, పోచన్న తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుల పంపిణీ



ప్రజాపక్షం / నంది-పేట్ : రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తుంది. బహిరంగంగా కాకుండా అర్హులకు గ్రామాలలో విచారణ జరిపి మీ సేవా కేంద్రాలలో డౌన్‌లోడ్ చేసుకోవాలి. వారిక ఈనెల బియ్యం కూడా అందజేస్తున్నారని నందిపేట్ మండల తహసీల్దార్ సంతోష్ చెప్పారు. మండలంలో ఈపాటికి 1225 రేషన్ కార్డులు లబ్దిదారులకు మీ సేవా ద్వారా అందజేశామని చెప్పారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని బాధితులు గుర్తుంచుకోవాలన్నారు. ఇంకా కార్డులు రానివారు అర్హులైతే విచారణ జరిపి ఇస్తామని తహసీల్దార్ చెప్పారు.

## బోనమెత్తిన సి.పి. సాయిచైతన్య



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :ఆషాడ మాసంలో అమ్మావారి కి బోనాలు సమర్పించడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో ప్రధానమైనదని, పాడిపంటలు, ఆయురారోగ్యాలతో ప్రజలు, జీవా లు ఉండాలని అమ్మవారికి ప్రత్యేకంగా కుండలో సమర్పించేది బో నం అని నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయి చైతన్య అన్నారు. మంగళవారం పాత కలెక్టరేట్ మైదానంలో టిఎన్‌జివోస్ ఆధ్వర్యంలో బోనాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రూరల్ ఎమ్మెల్యేలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనవాయితీగా వస్తున్న బోనాలకు వచ్చిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారు ప్రజలందరిని ఆశీర్వదించాలని అందరికి సుఖ సంతోషాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

## కల్లు బట్టి, బెల్ట్ షాపులపై గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడి ఆగ్రహం



ప్రజాపక్షం/ఎడపల్లిఃనిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయ భవనం ఎదురుగా ఉన్న కల్లు బట్టి, బెల్ట్ షాపుల నిర్వహణపై జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతిరెడ్డి రాజిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఎడపల్లి గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయం ఎదురుగానే బహిరంగంగా కల్లు దుకాణం నడపడం, బెల్ట్ షాపు వద్ద బహిరంగంగా మద్యం సేవించడం పట్ల రాజిరెడ్డి ఎక్సైజ్ అధికారులపై మండిపడ్డారు. గత ఆరు నెలలుగా ఈ అక్రమ కార్యకలాపాలను తొలగించాలని ఎక్సైజ్ అధికారులకు తెలియచేసినప్పటికీ వారు కనీసం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. అధికారుల తీరు ఇలాగే కొనసాగితే గ్రంథాలయ పాఠకులు, సీనియర్ సిటిజన్లు ఆందోళన చేసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ఈ అక్రమాలను తొలగించకపోతే, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఇన్‌ఛార్జి మంత్రిని కలిసి ఫిర్యాదు చేస్తామని రాజిరెడ్డి స్పష్టం చేశారు.

## 40లక్షల నిధుల మంజూరు

ప్రజాపక్షం/భీమ్‌గల్ : ప్రముఖ పుణ్యక్షేత్రం లింబాద్రి లక్ష్మీనరసింహస్వామి పుణ్య క్షేత్రానికి రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నాడు నలభైలక్షల నిధులను మంజూరు చేస్తు జివో విడుదల చేసిం ది.ఈ నిధులతో గుట్ట వద్ద టూరీజం గెస్ట్‌హౌజ్ నిర్మాణం చెపట్టనున్నారు.ఈ నిధులను మంజూరు చేసిన టూరీజం శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావ్,పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌లకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ సునీల్‌కుమార్ రెడ్డిలకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## వరి నాట్లు వేస్తున్నా మరాఠీలు

ప్రజాపక్షం/మోర్తాడ్: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో వరినాట్లు వేయడం ప్రారంభమై జోరందుకున్నాయి. మోర్తాడ్ మండలంలోని గ్రామాల్లో మహారాష్ట్ర నుంచి వచ్చిన మరాఠీ కూలీలు జోరుగా వరి నాట్లు వేస్తున్నారు. మరాఠీలు ఉదయం ఆరు గంటల నుంచి వరి నాట్లు వేయడానికి పంట పొలాలకు వెళ్తున్నారు. అక్కడే వంటలు చేసుకుంటూ నాటు వేస్తున్నారు. మోర్తాడ్ గ్రామంలోనైతే ఎకరానికి 4500రూపాయల నుంచి 4800రూపాయల వరకు తీసుకుంటున్నారని స్థానికులు తెలిపారు. దీంతో రైతులకు ఎకరానికి కొంచెం డబ్బులు ఎక్కువ ఖర్చయినప్పటికీ పొలం పనులు చక చక పూర్తవుతున్నాయని రైతులు చెబుతున్నారు. ఏదైమైనా ఇక్కడ నాట్లు వేయడానికి మహారాష్ట్ర నుంచి వచ్చిన మరాఠీలు మరి పొలాలను వరినాట్లు వేయడం వల్ల రైతులకు కూలీల కొరత లేకుండా పోయిందని స్థానిక ప్రజలు తెలిపారు.

# వయోవృద్ధులను వేధించడం ప్రభుత్వానికి తగదు



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : వయోవృద్ధులను వేదించటం ప్రభుత్వానికి తగదని నిజామాబాద్ జిల్లా ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవిఎల్ నారాయణ అన్నారు. మంగళవారం పాత కలెక్టరేట్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల పిలుపు మేరకు నిజామాబాద్ జిల్లా పెన్షనర్ల సంఘం ధర్నా కార్యక్రమాన్ని జిల్లా రిజిస్ట్రేషన్ రిటైర్డ్ అధికారి గంటా నరేందర్ ప్రారంభించారు. సమస్యలతో కూడిన మెమోరాండాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా ఇవ్వవలసిన డి.ఎ.లను ఇవ్వకుండా 40 సంవత్సరాలకు పైగాప్రభుత్వానికి, ప్రజలకు సేవ అందించిన ఉద్యోగులకు ఉచిత వైద్యాన్ని అందించే పరిస్తితి ప్రభుత్వానికి లేదని, ఇది సంక్షేమ రాజ్యం ఎలా అవుతుందని ప్రశ్నించారు. పిఆర్‌సి అనేది చట్టబద్ధంగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఇవ్వాలని కానీ ప్రభుత్వం 8 సంవత్సరాలు దాటినా దాని గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. దీనికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం పెన్షన్ రివిజన్ అనేది పాత పెన్షనర్లకు వర్తించదన్న చట్టం తీసుకొచ్చిందని, ఇంత దుర్మార్గమైన పనికి కేంద్ర ప్రభుత్వం పాల్పడడం శోచనీయమన్నారు. ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శిల్ప హనుమాండ్లు, లావు వీరయ్య, పురుషోత్తం, వెంకట్రావు, బాబాగౌడ్, సాంబ శివరావు, శ్రీధర్, శంతన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు సమస్యలతో కూడిన మెమోరాండాన్ని సమర్పించారు.